## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **తేది.16-05-2015 శనివారము ఉదయం గం.10.30ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 13-05-2015.

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/63 - ది.24-04-2015 శుక్రవారము జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/64- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగములో ఎ.ఇ.-1 వాటర్ సప్లై మరియు యు.జి.డి. పరిధిలో గల 13 రిజర్వాయర్లు, 6 పంపింగ్ బూస్టర్లు నిర్వహణ మరియు 8 ఎలక్షన్ డివిజన్ పరిధిలోని మంచినీటి పైపు లైన్లు లీకేజీల మరమ్మత్తులు మరియు నీటి సరఫరా నెట్ వర్కు నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరుతో వాటర్ సప్లై నిర్వహించబడుచున్నది.

| | | | |
|---|---|---|---|
| ఎ.ఇ. -1 వాటర్ సప్లై | - స్కిల్డ్ లేబరు | - | 03 |
| | - అన్-స్కిల్డ్ లేబరు | - | 41 |
| | - మొత్తము | - | 44 |

సదరు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై ఎగ్రిమెంట్ 31-03-2015వ తేదీతో ముగియుచున్నది. కావున కాంట్రాక్టు లేబరు మొత్తము 44 మందిని, ది.01-04-2015వ తేదీ నుండి ది.30-09-2015వ తేదీ వరకు అనగా 6 నెలలకు మాన్ పవర్ సప్లయర్ నుండి టెండర్ పద్ధతి ద్వారా తీసుకొనుటకు మరియు వారి జీత భత్యములకు అగు అంచనా ఖర్చు రూ.31,21,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ 2014-15 బడ్జెట్ నందు వాటర్ సప్లై నిర్వహణకు కేటాయించిన నిధులు రూ.5.00 కోట్ల నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ6-101244/15)

3/65 - కౌన్సిల్ వారి తీర్మానం నెం.55, తేది:17-03-2011 మరియు ప్రభుత్వం వారి ఉత్తర్వులు Go.Rt. No.1296, MA & UD (K2), Department, dt.18-9-2009 లను అనుసరించి విజయవాడ నగరాన్ని సోలార్ సిటీగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు తయారు చేయబడినవి. అందులో భాగంగా 'విజయవాడ సోలార్ సిటీ మాస్టర్ ప్లాను' రూ.256.50 కోట్లకు తయారు చేసి మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జి, న్యూఢిల్లీ వారికి సమర్పించి ఆమోదం పొందు స్థితిలో వున్నది. అందుకుగాను ప్రభుత్వం రూ.46.40 లక్షలను మంజూరు చేసి ముందుగా రూ.12.20 లక్షలను విడుదల చేయుట జరిగినది. భవిష్యత్తులో సదరు మాస్టర్ ప్లాను మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ, న్యూఢిల్లీ వారి ఆమోదం పొందిన తరువాత అమలు పరచుటకు, భవిష్యత్తు కార్యకలాపాలను నిర్వహించుటకు 'సోలార్ సెల్'ను ఏర్పాటుచేసి అందులో భాగంగా ఒక ఇంజనీరు గ్రాడ్యుయేట్‌ను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుట అవసరము వచ్చినందున, శ్రీ AVNCDP గుర్రాజుగారిని ఒక సంవత్సర కాలంపాటు కాంట్రాక్టు బేసిస్‌పై నియమించుటకు కమీషనరు గారి ఉత్తర్వులను ది.17-04-2013న పంపుట

జరిగినది. అందుపై శ్రీ AVNCDP గుర్రాజుగారు ది.02-05-2013 న విధులలో చేరినందున అనుమతించుట జరగినది. పై నియామకపు ఉత్తర్వులను స్థాయీ సంఘము తీర్మానము నెం.1/1357, dt. 13.07.13 ద్వారా పై చర్యను ర్యాటిఫై చేయుట జరిగినది. తదుపరి ది.02-05-2014 నుండి మరియొక సంవత్సరము కాలముపాటు పొడిగించుచూ నెలకు రూ.16500/- చెల్లించుటకు కమీషనరుగారి ది.09-06-2014 ఆదేశములను స్థాయీ సంఘము తీర్మానము నెం.1813, తేది.30.06.2014 ద్వారా ర్యాటిఫై చేయుట జరిగినది.

దీనిలో భాగంగా సదరు గ్రాడ్యుయేట్ ఇంజనీరు గారి కాంట్రాక్టు కాలము ది.01-05-2015తో ముగిసినందున సదరు శ్రీ AVNCDP గుర్రాజు, సోలార్ ఇంజనీరు (కాంట్రాక్టు) గారి కాంట్రాక్టు కాలమును ఒక సంవత్సరము పొడిగించుచూ, నెలకు ఫిక్సడు పే 10% పెంచుచూ అనగా రూ.18,150/- చెల్లించుటకు కమీషనరు గారు ది.18-04-2015 ఆమోదము తెలపియున్నందున, సదరు సోలార్ ఇంజనీరు వేతనము సోలార్ సెల్ నిర్వహణకు కేటాయించిన మొత్తంలో నుండి చెల్లించు అవకాశము వున్నందున, ఇది నగరపాలక సంస్థకు ఏ మాత్రం అదనపు భారము కానందున, శ్రీ AVNCDP గుర్రాజు, సోలార్ ఇంజనీరు (కాంట్రాక్టు) గారి కాంట్రాక్టు కాలము ఒక సంవత్సరము పొడిగించుచూ నెలకు ఫిక్సడు పే 10% పెంచుచూ అనగా రూ.18,150/- చెల్లించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరడమైనది. (Rc.E3-114655/13)

4/66- విజయవాడ నగరపాలక సంస్థ స్వయం సహాయక సంఘ సభ్యులకు మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీమేడ్ ఫ్యాషనబుల్ గార్మెంట్సు తయారీ నందు శిక్షణ యిచ్చుట మరియు తద్వారా వారి ఆర్థిక స్థితిగతులను అభివృద్ధిపరచుటకుగాను విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్సు నందు 2005 నుండి మరియు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సు నందు 2011 నుండి రెండు శిక్షణా కేంద్రములు ఏర్పాటు చేయబడి నిర్వహించబడుచున్నవి.

బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్సు చుట్టుగుంట నందు శ్రీ కె.సత్యానారాయణ, ఇన్‌స్ట్రక్టరుగా రూ.10,000/-లు వేతనముతో మరియు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సు నందు శ్రీమతి కె.వెంకట కనకదుర్గ, అసిస్టెంటు ఇన్‌స్ట్రక్టరుగా రూ.7,000/-లు వేతనముతో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుచున్నారు.

పై తెలిపిన ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లను స్థాయీ సంఘము వారి అనుమతితో ప్రతి 11 నెలలకు ఒకసారి చొప్పున కాల పరిమితి పొడిగించబడుచున్నది.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1801, తేది: 30-06-2014 ప్రకారము వారి కాల పరిమితి ది.28-11-2014తో ముగిసియున్నది.

కావున శ్రీ కె.సత్యానారాయణ, ఇన్‌స్ట్రక్టరు మరియు శ్రీమతి కె.వెంకట కనకదుర్గ, అసిస్టెంటు ఇన్‌స్ట్రక్టరుగా వారి కాల పరిమితి కాంట్రాక్టు పద్ధతిపై మరియొక 11 నెలల కాలముపాటు అనగా ది.29-11-2014 నుండి 28-10-2015 వరకు ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనముపై పొడిగించుటకు స్థాయీ సంఘము వారికి చర్చనీయాంశము పంపుటకు ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.U2-16388/2004)

5/67- శ్రీ పి.రామతీర్థ, సూపరింటెండెంట్ వారు ది.12-01-2015న గల అర్జీనందు తన కుమార్తె అయిన కుమారి పి.శ్రావణి చౌదరికి "MYOPIA RIGHT EYE" చికిత్స నిమిత్తము చైతన్య కంటి హాస్పిటల్, విజయవాడ నందు ది.24-12-2014 నుండి ది.25-12-2014 వరకు హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.37,500/- రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి. నెం.229/MR/G6II/14, Dt.10-04-2015 నందు శ్రీ పి.రామతీర్థ, సూపరింటెండెంట్‌కు రూ.8,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిపార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.8,000/-లను (ఎనిమిది వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ పి.రామతీర్థ, సూపరింటెండెంట్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C1-101809/2015).

6/68 - శ్రీ పి.సుబ్బారావు, రిటైర్డు లైబ్రరియన్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు తన భార్య శ్రీమతి పి.కరుణమ్మకు ట్రీట్‌మెంట్ నిమిత్తము ది.17-11-2014 నుండి ది.19-11-2014 వరకు ట్రీట్‌మెంటు నిమిత్తము బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నందు ఇన్‌పేషంటుగా చేర్చి "Thyroid Carcinoma (op). now with lung, skeketal metastases" కు ట్రీట్‌మెంటు చేయించినట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.35,782/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.11/MR/G6II/14, dt.03-03-2015 నందు శ్రీ పి.సుబ్బారావు, రిటైర్డు లైబ్రరియన్‌కు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.35,732/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.35,732/-లను (ముప్పై ఐదు వేల ఏడు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ పి.సుబ్బారావు, రిటైర్డు లైబ్రరియన్‌కు విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-162364/2014)

7/69 - శ్రీ పి.బిక్షాలు, రిటైర్డు గార్డినరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు తన ట్రీట్‌మెంట్ నిమిత్తము ది.15-12-2013 నుండి ది.22-12-2013 వరకు మరియు 29-07-14 నుండి 02-08-14 వరకు సన్‌రైజ్ హాస్పిటల్స్, పుష్పాహోటల్ సెంటర్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "CKD, Moderated LV Systolic Sysfunction" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.77,752/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis.No.44301 (1)/MA-B/2014, dt.26-02-2015 నందు శ్రీ పి.బిక్షాలు, రిటైర్డు గార్డినరు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.77,322/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15-03-2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-05-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.77,322/-లను (డెబ్బై ఏడు వేల మూడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ పి.బిక్షాలు, రిటైర్డు గార్డినరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-158713/2014)

8/70 - శ్రీయమ్.ఎల్లమంద, రిటైర్డు టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఆఫీసరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు తన ట్రీట్మెంట్ నిమిత్తము ది.05-01-2015 నుండి ది.13-01-2015 వరకు శ్రీసాయి హాస్పిటల్స్, అరండల్ పేట, గుంటూరు నందు ఇన్పేషంటుగా చేరి "k/c/o HTN TURB TURP" కు ట్రీట్మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.76,131/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis.No.7942 (1)/MA-B/2015, dt.16-04-2015 నందు శ్రీయమ్.ఎల్లమంద, రిటైర్డు టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఆఫీసరు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.39,481/-లను ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15-03-2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-05-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM & FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.39,481/-లను (ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీయమ్.ఎల్లమంద, రిటైర్డు టౌన్ప్లానింగ్ బిల్డింగ్ ఆఫీసరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-104807/2015)

9/71 - శ్రీమతి సి.హెచ్.సరస్వతి, రిటైర్డు జూనియర్ అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు తన ట్రీట్మెంట్ నిమిత్తము ది.02-05-2014 నుండి ది.28-08-2014 వరకు డెంటిస్, విజయవాడ నందు ఇన్పేషంటుగా చేరి "Periodontitis, Lower mobile 31,33,41,42,43 & Posterior Partially edentulous, Upper anterior fixed partial Denture & Upper edentulous area" కు ట్రీట్మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.52,000/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis.No.169(1)/MA-C/2015, dt.27-02-2015 నందు శ్రీమతి సిహెచ్.సరస్వతి, రిటైర్డు జూనియర్ అసిస్టెంట్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15-03-2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-05-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి సిహెచ్.సరస్వతి, రిటైర్డు జూనియర్ అసిస్టెంట్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-159172/2014)

10/72- శ్రీబి.రాజ్కుమార్, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.21-10-2012 నుండి ది.23-10-2012 వరకు తను ట్రీట్మెంటు నిమిత్తము సురక్ష ఎమర్జన్సీ హాస్పిటల్, రాజమండ్రి నందు ఇన్పేషంటుగా చేరి "Acute / Chronic Pancreatitis, K/C/O HTN, DM, Acohlic with drawl symptoms" కు ట్రీట్మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.15,226/-లను రీయింబర్సు చేయవలసినదిగా

కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.397/MR/G6II/2015, dt.06-04-2015 నందు శ్రీ బి.రాజ్‌కుమార్, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్‌కు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.12,330/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM & FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.12,330/-లను (పన్నెండు వేల మూడు వందల ముప్పై రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ బి.రాజ్‌కుమార్, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్‌కు విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-126618/2014)

11/73- శ్రీయమ్.హనుమంతరావు, రిటైర్డు వర్కు ఇన్స్పెక్టరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.24-12-2014 నుండి ది.25-12-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము మోడరన్ రెటీనా సెంటర్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "Vitreous Haemorrhage (VH) in his right eye" కు సర్జరీతో పాటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.44,816/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.115/MR/G6II/2014, dt.18-03-2015 నందు శ్రీయమ్.హనుమంతరావు, రిటైర్డు వర్కు ఇన్స్పెక్టరుకు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.20,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.20,000/-లను (ఇర్వై వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీయమ్.హనుమంతరావు, రిటైర్డు వర్కు ఇన్స్పెక్టరుకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-102068/2015)

12/74- శ్రీయన్.రాములు, రిటైర్డు డ్రైవరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.10-10-2014 నుండి ది.12-10-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము విజయవాడ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "CUA with Right Hemiparesis HTN, COPP with AE with RESP. Failure Paralytic ILevs, Dyselechoiytvi Correcho" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.36,261/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.259/MR/G6II/2015, dt.21-04-2015 నందు శ్రీయన్.రాములు, రిటైర్డు డ్రైవరుకు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.26,750/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.

యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM & FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రుటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.26,750/-లను (ఇర్వై ఆరు వేల ఏడు వందల యాభై రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ యన్.రాములు, రిటైర్డు డ్రైవరుకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-106176/2015)

13/75- శ్రీ టి. శేషి రెడ్డి, రిటైర్డు శానిటరీ ఇన్స్పెక్టరు గారు తన భార్య శ్రీమతి టి.ఆదిలక్ష్మి గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము (NIDDM CVAISCHEMIC) విఘ్నేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు ది.03-11-2014 నుండి ది.10-11-2014 వరకు చికిత్స పొందుట వలన రూ.20,533/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రియింబర్సుమెంట్‌గా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రూటిని నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారి ఉత్తర్వులు Lr.No.21/MR/G6-II/14, dt.03-03-2015 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.18,464/-లుగా సిఫార్సు చేయడమైనది.

కావున సదరు మొత్తము రూ.18,464/-లు (అక్షరాల పద్దెనిమిది వేల నాలుగు వందల అరువది నాలుగు రూపాయలు మాత్రమే) శ్రీటి.శేషి రెడ్డి, రిటైర్డు శానిటరీ ఇన్స్పెక్టరు గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-156182/2014)

14/76- శ్రీ.ఎ.మోహన రెడ్డి, రిటైర్డు శానిటరీ సూపర్‌వైజరు గారు తన భార్య శ్రీమతి ఎ. సుశీల గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము **("బ్లడ్ క్యాన్సర్")** సాయివాణీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైదరాబాద్ నందు ది.25-07-2014 నుండి ది.03-12-2014 వరకు చికిత్స పొందుట వలన రూ.6,89,022/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రియింబర్సుమెంటుగా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రుటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి పంపగా వారు ఈ క్రింది విధముగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

1. L.Dis.8261(1)/MA-C/2015, తేది: 20-03-2015 .. రూ.2,00,000/-
2. L.Dis.8261(2)/MA-C/2015, తేది: 20-03-2015 .. రూ.1,08,490/-
3. L.Dis.8261(3)/MA-C/2015, తేది: 20-03-2015 .. రూ.1,27,920/-
4. L.Dis.8261(4)/MA-C/2015, తేది: 20-03-2015 .. రూ.1,10,620/-
5. L.Dis.8261(5)/MA-C/2015, తేది: 20-03-2015 .. రూ. 51,160/-
6. L.Dis.8261(6)/MA-C/2015, తేది: 20-03-2015 .. రూ. 25,800/-
7. L.Dis.8261(7)/MA-C/2015, తేది: 20-03-2015 .. రూ. 9,350/-

Grand Total: Rs.6,33,340/-

కావున, సదరు మొత్తము రూ.6,33,340/- (Six Lakhs Thirty Three Thousand Three Hundred Forty only) శ్రీ ఎ. మోహన రెడ్డి, రిటైర్డు శానిటరీ సూపర్‌వైజర్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-105495/2015)

15/77- శ్రీ కె.నాగభూషణం, రిటైర్డు శానిటరీ మేస్త్రి గారు తన భార్య శ్రీమతి కె.లక్ష్మి గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము ("CEREBRO VASCULAR ACCIDENT - LEFT MCA STROKE") లతా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు ది.12-11-2014 నుండి ది.18-11-2014 వరకు చికిత్స పొందుట వలన రూ.32,745/-లు ఖర్చు అయినదనియూ, సదరు

మొత్తమును రియింబర్సుమెంట్‌గా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రూటిని నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారి ఉత్తర్వులు Lr.No.20/MR/G6-II/14, dt.03-03-2015 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.25,731/-లుగా సిఫార్సు చేయడమైనది.

కావున సదరు మొత్తము రూ.25,731/-లు (అక్షరాల ఇరువది అయిదు వేల ఏడు వందల ముప్పది ఒక్క రూపాయలు మాత్రమే) శ్రీ కె. నాగభూషణం, రిటైర్డు శానిటరీ మేస్త్రి గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-158036/2014)

16/78- శ్రీ కె.వి.నారాయణ, రిటైర్డు శానిటరీ మేస్త్రి గారు తన అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము (CRUSH INJURY RIGHT FOOT WITH RAW AREA AND DISTAL PHALANX OF RIGHT GREAT TOE) పూజిత హాస్పిటల్, విజయవాడ నందు ది.24-8-2013 నుండి ది.7-10-2013 వరకు చికిత్స పొందుట వలన రూ.67,157/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రియింబర్సుమెంట్‌గా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రూటిని నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి పంపగా వారి ఉత్తర్వులు Lr.No.L.Dis.39701(1)/MA-C-2014, dt.27-12-2014 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.64,907/-లుగా సిఫార్సు చేయడమైనది.

కావున సదరు మొత్తము రూ.64,907/-లు (అక్షరాల అరువది నాలుగు వేల తొమ్మిది వందల ఏడు రూపాయలు మాత్రమే) శ్రీ కె.వి.నారాయణ, రిటైర్డు శానిటరీ మేస్త్రి గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-159274/2014)

17/79- ది.30-09-2014వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీయమ్.వి.సుబ్బారావు, రిటైర్డ్ సూపరింటెండెంట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ. నెం.MC / 004465 / S.P/ P.2 / 2015-16, తేది.27-04-2015 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను రూ.16,600/-ల చొప్పున ది.01-10-2014 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.8,00,000/-లు ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పింఛను రూ.16,600/-లను పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది:26-12-2021 వరకు ఏది ముందైతే అంత వరకు, ఆ తదుపరి ది:27-12-2021 నుండి నెలకు రూ.9,960/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములను శ్రీ యమ్.వి.సుబ్బారావు, రిటైర్డ్ సూపరింటెండెంట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-152030/2014)

18/80- ది.31-01-2015వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీజి.వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఫిట్టర్ మజ్దూర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ.నెం.MC/004462/S.P/P.2/2015-16, తేది.27-04-2015 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను రూ.7,923/-ల చొప్పున ది.01-02-2015 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.4,65,113/-లు ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పింఛను రూ.7,923/-లను పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది:11-04-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:12-04-2020 నుండి నెలకు రూ.4,980/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములను శ్రీ జి.వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఫిట్టర్ మజ్దూర్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-103222 / 2015)

19/81- ది.30-04-2015వ తేదీన పదవీ విరమణ చేయుచున్న శ్రీయు.శివయ్య, వర్క్ ఇన్స్పెక్టరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ.నెం.MC/004466/S.P/P.2/2014-15, తేది.27-04-2015 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.9,870/-ల చొప్పున ది.01-05-2015 నుండి,

2) పదవీ విరమణ పారితోషకము రూ.5,79,427/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.9,870/-లను పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది:07-11-2022 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:08-11-2022 నుండి నెలకు రూ.6,204/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీయు.శివయ్య, రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-113869/2015)

20/82- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.20-04-2015 నుండి ది.25-04-2015తో ముగియు కాలమునకు, ది.27-04-2015 నుండి ది.02-05-2015తో ముగియు కాలమునకు మరియు ది.04-05-2015 నుండి ది.08-05-2015తో ముగియు కాలములకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
(ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96(B2)

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి మరియు అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

**తేది.16-05-2015 శనివారము ఉదయం గం.10.30ని.లకు** జరగవలసిన విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము అనివార్య కారణముల వలన **తేది:23-05-2015 ఉదయం గం.10.30ని.లకు వాయిదా వేయడమైనది.** అందుచేత అందరు సభ్యులు సంబంధిత అధికారులు సమావేశమునకు విధిగా హాజరు కావలసినదిగా కోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 19-05-2015.

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

## అదనపు ఎజెండా

21/83- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని క్రింద పేర్కొనబడిన పుష్కర పే అండ్ యూజ్ టాయిలెట్సు కాంప్లెక్స్‌లు మొత్తం రిపేరులలో ఉన్నవనియు సదరు టాయిలెట్సు మొత్తం రిపేర్లు చేయుటకు సుమారు రూ.15,82,845/-ల చొప్పున ఖర్చు అగునని, ఒక్కొక్క టాయిలెట్ కాంప్లెక్స్ నుండి ఒక సంవత్సరమునకు రూ.2,41,800/-లు వసూళ్లు అగునని, టాయిలెట్ కాంప్లెక్స్ నిర్వహణ చేయుటకు ఒక నెలకు రూ.2,64,000/-లు అంచనాలతో ఖర్చు అగునని సులభ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు ది.09-03-2015వ తేదీన దరఖాస్తు చేసుకొనియున్నారు. మరియు పనిని వారికి కేటాయించినట్లయితే పని ప్రారంభించిన తేది నుండి 10 సంవత్సరములపాటు టాయిలెట్ కాంప్లెక్స్‌లను పే అండ్ యూజ్ పద్ధతి నిర్వహించగల వారమని లేదా విజయవాడ నగరపాలక సంస్థ రిపేర్లు అన్ని చేయించి స్వాదీనపరచినయెడల నిర్వహించగలమని లేదా విజయవాడ నగరపాలక సంస్థ రిపేర్లకు అవసరమైన నిధులను కేటాయించినట్లయిన రిపేర్లు చేయించగలమని తెలియచేసినారు.

అందుపై సులభ వారితో చర్చించగా సదరు టాయిలెట్ కాంప్లెక్స్‌లను రిపేర్లు మొత్తం వారి నిధులతో పూర్తి చేయుటకు రిపేర్లు పూర్తి అయిన తదుపరి 3 నెలలు వరకు అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు మరియు సంబంధిత శానిటరి ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలో పైలట్ బేసిస్ పద్ధతిపై టోకెన్ సిస్టమ్ ద్వారా ఒక్కొక్క టాయిలెట్ కాంప్లెక్స్‌నకు ఎంత వసూళ్లు అవుతున్నదనే విషయం పరిశీలించిన తదుపరి నెగోషియేషన్స్ ద్వారా మునిసిపల్ కార్పోరేషన్ వారికి చెల్లించవలసిన పర్సంటేజ్ విషయం నిర్ణయించుటకు అంగీకరించినారు.

| వరుస నెం. | **టాయిలెట్ వివరములు** |
|---|---|
| 1 | ఉడా పార్కు, ఆర్.టి.సి బస్ స్టాండ్ |
| 2 | ఏలూరు లాకులు |
| 3 | చేపల మార్కెట్టు |
| 4 | సర్కిల్-III ఆఫీసు |
| 5 | యనమలకుదురు |
| 6 | పటమట రైతు బజారు |
| 7 | తారకనగర్ డొంకరోడ్డు |
| 8 | పద్మావతి ఘాట్ |
| 9 | రాజీవ్‌గాంధీ పార్కు |
| 10 | రాణిగారి తోట |
| 11 | ఇందిరాగాంధీ స్టేడియం |
| 12 | సివిల్ కోర్టు |
| 13 | లెనిన్ సెంటర్ |
| 14 | ట్యాక్సి స్టాండ్ (ఆర్.టి.సి బస్‌స్టాండ్) |
| 15 | లారీ స్టాండ్ (భవానీపురం) |
| 16 | వి.యం.సి ఆఫీసు (ఫ్లవర్ మార్కెట్) |

సులభ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు పైన పేర్కొనబడిన పుష్కర టాయిలెట్ కాంప్లెక్స్‌లను రిపేర్లనుచేసి పే అండ్ యూజ్ పద్ధతిపై నిర్వహించుటకు పై షరతులతో సులభ ఇంటర్ నేషనల్ వారికి కేటాయించు విషయంపై తగు నిర్ణయము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచటమైనది.
(Rc.F9-115516/2015)

22/84- విజయవాడ నగరపాలక సంస్థ మహాత్మాగాంధీ రోడ్డులో రాఘవయ్య పార్కు వద్ద క్రొత్తగా నిర్మించిన MANA TOILETS (NAMMA TYPE) వినియోగమునకు సిద్ధముగా ఉన్నదనియు సదరు టాయిలెట్ కాంప్లెక్స్‌నకు ప్రతి రోజు సుమారు 200 మంది వరకువినియోగించుకొనవచ్చుననియు ఒక్కొక్కరు టాయిలెట్ వినియోగించుకొన్నందుకుగాను రూ.5/-ల చొప్పున, టాయిలెట్స్‌ను వినియోగించుచున్నందుకుగాను ఒక రోజునకు రూ.1000/-లు ఒక నెలకు రూ.30,000/-లు మరియు ఒక సంవత్సరమునకు రూ.3,60,000/-లు వసూళ్లు అవ్వవచ్చుననియు,

కావున, MANA TOILETS (NAMMA TYPE) టాయిలెట్స్‌లను ఒక మనిషి టాయిలెట్ కాంప్లెక్స్ వినియోగించుకున్నందుకు గాను రూ.5/-లు చొప్పున వసూళ్లు చేసుకొనుచూ సదరు టాయిలెట్స్‌ను ఒక సంవత్సరము కాలముపాటు నిర్వహణ చేసుకొనుటకు అప్ సెట్ వాల్యూ రూ.3,60,000/-లపై టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.
(ఆర్.సి.యఫ్.9-110453/15)

23/85- విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యంలో వున్న డా. కె.ఎల్.రావు హెడ్ వాటర్ వర్క్సు, 10 ఎం.జి.డి. ప్లాంట్ రామలింగేశ్వర నగర్ వాటర్ వర్క్సు మరియు 46 ఎం.ఎల్.డి. గంగిరెద్దుల దిబ్బ వాటర్ వర్క్సు, గుణదల మరియు స్విమ్మింగ్ పూల్ (గాంధీనగర్, కె.ఎల్.రావు నగర్ మరియు గురునానక్ కాలనీ) నిర్వహణకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ ప్రతినిత్యము అవసరమైయున్నది. ఒక సంవత్సర కాల నిర్వహణకు సుమారు 300 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ అవసరమైయున్నది.

సదరు ఒక సంవత్సర కాలమునకు అవసరమైన లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సరఫరా మరియు క్లోరిన్ సిలిండర్లు నిర్వహణ ఛార్జీలు నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,98,000/-లు అవసరమైయున్నది. ఈ పని యొక్క ఖర్చును 2015-16 బడ్జెట్ సప్లయ్ నిర్వహణ మరియు కెమికల్స్ నిమిత్తము కేటాయించబడిన బడ్జెట్ నుండి చేపట్టవచ్చును.

కావున నగరపాలక సంస్థకు ఒక సంవత్సర కాలమునకు అవసరమైయున్న 300 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ మరియు క్లోరిన్ సిలిండర్లు నిర్వహణ ఛార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,98,000/-లకు పరిపాలనా మంజూరు చేయు నిమిత్తము స్థాయీ సంఘము వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ6-120644/2015)

24/86- జాతీయ రహదారి నెం.5 నుండి ఆటోనగర్ వరకు గల గురునానక్ నగర్ రోడ్డును ప్రస్తుతమున్న 7.00 మీటర్లు వెడల్పు నుండి రెండు వైపుల 7.50 మీటర్లుగా వెడల్పు చేసి సదరు రోడ్డు మధ్యలో డివైడర్లు నిర్మించుటకు గౌరవ ప్రజా ప్రతినిధులు మరియు కమీషనరు గారు సంకల్పించిన మీదట సదరు గురునానక్ నగర్ రోడ్డును జాతీయ రహదారి-5 నుండి ఆటోనగర్ వరకు షుమారు 1175 మీటర్ల పొడవున డివైడర్ నిర్మించుటకు గాను అంచనాలు తయారు చేయడమైనది. సదరు అంచనాల మొత్తం రూ.37.58 లక్షలు.

ప్రస్థుత మరియు భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెరుగుచున్న ట్రాఫిక్ ఎదురెదురుగా వచ్చినప్పుడు జరుగు ప్రమాదాలు నివారించుటకుగాను గురునానక్ నగర్ రోడ్డుకు డివైడర్ నిర్మించవలసి ఉన్నది. సదరు డివైడర్ నిర్మించుట వలన రోడ్డుకు ఇరు వైపులా ఎదురెదురుగా వచ్చు వాహనచోదకులు ప్రమాదాల బారిన పడకుండా రోడ్డుకు ఎడమవైపు వెళ్లు ట్రాఫిక్ అదే వైపు, కుడి వైపు వెళ్లు ట్రాఫిక్ అదే వైపు సాఫీగా ప్రయాణించుటకు మిక్కిలి అవకాశం కలదు.

కావున జాతీయ రహదారి-5 నుండి ఆటోనగర్ వరకూ గల గురునానక్ నగర్ రోడ్డుకు రూ.37.58 లక్షలతో డివైడర్ నిర్మించుటకు మరియు సదరు మొత్తమును జనరల్ / గవర్నమెంట్ నిధుల నుండి ఖర్చు చేయుటకు స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు గారి ముందస్తు అనుమతికి లోబడి ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.EE3-120313/2015)

25/87- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వీధి దీపముల నిర్వహణను M/s.రియల్ ఎనర్జీ సంస్థ వారు జూన్ 2008 నుండి మొదలు పెట్టి క్రమముగా చివరి కంట్రోల్ యూనిట్‌ను ఆగష్టు 2009 నాటికి ఏర్పాటు చేసినారు. అప్పటి నుండి వీధి దీపముల నిర్వహణను కొనసాగిస్తున్నారు. వీరి కాల పరిమితి ది.31-05-2015 తో ముగియచున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు ఉన్న మొత్తము దీపములు 30,641 ఈ మొత్తము దీపముల యందు M/s.రియల్ ఎనర్జీ సంస్థ ద్వారా 28,200 (సుమారుగా) నిర్వహింపబడుచున్నది. మిగిలిన దీపములు 2,441 (సుమారుగా) నగరపాలక సిబ్బందిచే నిర్వహింపబడుట జరుగచున్నది.

పైన తెలిపిన 28,200 (సుమారుగా) వీధి దీపములను M/s. రియల్ ఎనర్జీ సంస్థ వారు ఎనర్జీ సేవింగ్స్ పద్ధతి ద్వారా నిర్వహణ చేపట్టుచున్నందున అందులకుగాను సుమారుగా నెలకు రూ.26,00,000/- బిల్లులను చెల్లించవలసియున్నది, మెయింటనెన్స్ లోపాలు మరియు వెలుగని దీపములకు అగ్రిమెంట్ నిబంధనల ప్రకారము మరియు వివిధ రకములైన మినహాయింపులు పోను సుమారుగా రూ.20,00,000/- వరకు బిల్లులకు చెల్లించుట జరుగుచున్నది. నగరపాలక సంస్థ సిబ్బందినే నిర్వహించుటకు సుమారుగా నెలకు రూ.2,50,000/- ఖర్చు అగుచున్నది మరియు ఎనర్జీ సేవింగ్స్ పోగా ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి సుమారు నెలకు రూ.61,50,000/- నగరపాలక సంస్థ వారు చెల్లించుచున్నారు.

పైన తెలిపిన వివరముల ప్రకారము వీధి దీపముల నిర్వహణకు గాను విద్యుత్ బిల్లులతో కలిపి నెలకు సుమారుగా లకు రూ.84,00,000/- ఖర్చు అగుచున్నది.

కేంద్ర ప్రభుత్వం వారు 24 x 7 గంటల పాటు విద్యుత్ సౌకర్యం కలిపించు రాష్ట్రలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకటిగా గుర్తించినది. దీని నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విద్యుత్ ఆదా చేయుటకు తీసుకున్న చర్యలో భాగంగా రాష్ట్రంలో వివిధ నగరపాలక సంస్థలు మున్సిపాలిటీల యందలి వీధి దీపములను ఎల్.ఇ.డి దీపములుగా మార్చి నిర్వహించుటకు గాను ప్రభుత్వ కార్యదర్శి **(MA & UD)** వారి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి. కమిటివారు వివిధ పర్యాయములు చర్చించిన పిదప మొదటిదశలో 13 మున్సిపాలిటీలు మరియు 20 రాజధాని నగరప్రాంతములలో ఇ.ఇ.ఎస్ ఎల్ వారి ద్వారా పిపిపి పద్ధతిలో నిర్వహించుటకు నిర్ణయించి జీ.వో.ఆర్.టి నెం.74, తేది.04-02-2015 విడుదల చేసి ఇ.ఇ.ఎస్.ఎల్., నోయిడా, ఉత్తరప్రదేశ్ వారితో విజయవాడ నగరపాలక సంస్థ యందు గల సుమారు 30,000 వీధి దీపములకుగాను వివిధ రకముల సామర్ధ్యము గల **LED** దీపములతో అమర్చి సి.సి.యమ్.ఎస్. (సెంట్రల్ కంప్యూటర్ మానిటరింగ్ సిస్టమ్) ద్వారా నిర్వహించుట కొరకు ఎగ్రిమెంటు అగుటకు డ్రాఫ్ట్ అగ్రిమెంటును కమిటీ వారు తయారుచేసి పిపిపి పద్ధతిలో

